గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.రమేష్ రంగనాధన్

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎం. సత్యనారాయణ మూర్తి

సి.యం.ఎ.నెంబరు.289/2015

తీర్పు:

( తీర్పు రాసి వెలువరించినవారు గౌరవనీయన్యాయమూర్తిశ్రీ రమేష్ రంగనాధన్)

అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది శ్రీ.జి.రవిమోహన్ మరియు ఉద్యోగుల ప్రభుత్వ భీమా కార్పొరేషన్ తరపున విద్యావంతుడైన స్టాండింగ్ కౌన్సిల్ (స్థాయి న్యాయవాది) వాదనలకు విన్నాము. ఐ.ఏ.నంబరు.39/2015 (యస్.ఆర్.నంబరు.280/2015)లో 25-03-2015న ఈ.యస్.ఐ. కోర్టు, హైదరాబాద్ పిటిషనరు ను 30% డిమాండ్ అమౌంట్ అయిన రూ.38,49,581/- చెల్లించాల్సిందిగా ఆదేశిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఈ అప్పీలు దాఖలైంది.

విద్యావంతుడైన అప్పీలుదారు తరపు న్యాయవాది శ్రీ.జి.రవి మోహన్ 18-10-2013 నుంచి 18-04-2014 వరకు సుమారుగా రూ.33,00,000/- చెల్లింపులు జరిపిన వివరాలను పిటిషనర్ ఐ.ఏ.నంబరు.39/2015లో సవిస్తరంగా పేర్కొన్న అఫిడవిటును ఈ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. విద్యావంతుడైన పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలను వినిపిస్తూ, ఇప్పటికే పిటిషనరు డిపాజిట్ చేసిన సుమారుగా రూ.33,00,000/-మొత్తాన్ని ఈ ఎస్.ఐ. కోర్టు పరిగణనలోకి తీసుకోకుండా 30% డిమాండ్ అమౌంట్ రూ.38,49,581/- అనగా రూ.11,54,875/- బదులుగా చెల్లించాల్సిందిగా పిటిషనరును ఆదేశించడంలో పొరబడినది.

అప్పీలులో సవాలు చేసిన ఉత్తర్వులలో కూడా, ఈ.యస్.ఐ.కోర్టు పిటిషనరు ఇచ్చిన వివరణ, తాము ఉద్యోగస్తులకు ప్రతివాది అధికారులు తమకిచ్చిన సబ్ కోడ్ నెంబరుకు ఈ.యస్.ఐ. మొత్తం వాటా చెల్లిస్తున్నామన్న విషయం కూడా ఈ.యస్.ఐ. కోర్టు నమోదు చేసిందని; తాము 18-10-2013 నుంచి 18-04-2014 వరకు

చెల్లించిన మొత్తాలకు చలాన్లు కూడా సమర్పించుకున్నారు.

అయితే కోర్టు ముందు చాలన్లు దాఖలైన విషయం నమోదు చేసి కూడా, దిగువ కోర్టు దాన్ని లక్ష్య పెట్టకుండా పిటిషనర్ 18-10-2013 నుంచి 18-04-2014 కాలంతో చెల్లించిన మొత్తం ఈ.యస్.ఐ. కార్పొరేషన్ డిమాండ్ చేసినదేనా కాదా ఎందుకంటే ఏదైనా రావలసిన చెల్లింపుల బకాయిలు మాత్రమే ఉద్యోగుల స్టేట్ ఇన్సూరెన్స్ చట్టం 1948లోని సెక్షన్ 75 ప్రకారం పిటిషనర్ దానిలో 50% చెల్లించాల్సిన అవసరముంది.వాళ్లు ఇప్పటికే చెల్లించిన మొత్తాన్ని సర్దుబాటు చేసి పిటిషనరుకు రావలసినది, చెల్లించవల్సిన మొత్తాన్ని గురించిన విషయ నిర్ణయానికి ఈ.యస్.ఐ. కోర్టు రాకపోవడం మూలాన, కోర్టు ఉత్తర్వులను రద్దు చేయడం సముచితమని మేము భావిస్తున్నాము. ఐ.ఏ.నెంబరు.39/2015ను ఈ.యస్.ఐ. కోర్టు పిటిషనరు మరియు ప్రతివాదులు ఇరుపక్షాల వారికి అవకాశం ఇచ్చిన తర్వాత సరికొత్తగా పరిశీలించవలసిందిగా ఆదేశిస్తున్నాము. 50% మొత్తాన్ని పిటిషనర్ డిపాజిట్ చేయడం అవసరమని నిర్ధారించేటప్పుడు, వాళ్లు 19-09-2014 తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ననుసరించి వాళ్లు ఏదైనా చెల్లించినట్లైతే,వాటిని జమ కట్టుకోవాలసింది. ఈ.యస్.ఐ. కోర్టు ఐ.ఏ.లో. నిర్ణయాన్ని వేగంగా ముగించాలి, ఎదేట్లాయినా, ఈ ఉత్తర్వు కాపీ అందిన తేది నుంచి రెండు నెల్లకు మించకుండా నిర్ణయించాలి. ఈ రోజు నుంచి రెండు నెలల వరకు ప్రతివాదులు ప్రస్తుత పిటిషనరుకు విరుద్ధంగా ఎలాంటి బలవంతపు చర్యలు చేపట్టకూడదు.

ఆ ప్రకారంగా సివిల్ మిస్లేనియస్ అప్పీలు పరిష్కరించడమైనది.పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే అవి కూడా పరిష్కరించబడతాయి.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు.

రమేష్ రంగనాథన్, న్యాయమూర్తి

ఎం. సత్యనారాయణ మూర్తి, న్యాయమూర్తి

30,ఏప్రిల్,2015